

'మెప్మా బజార్' ప్రారంభం

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక గడియారం స్తంభం సెంటర్ లో ఏర్పాటు చేసిన ఈ మెప్మా బజార్‌ను మున్సిపల్ ఛైర్‌పర్సన్ సత్యనాగేంద్రమణి గురువారం ప్రారంభించారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా సిటీ మిషన్ మేనేజర్ మోహన్ కుమార్ అధ్యక్షతన స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల ఉపాధి కోసం బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలతో వారు స్వయంగా తయారు చేసినా వివిధ రకాల ఉత్పతులతో చేసిన ఈ మెప్మా బజార్ ఏర్పాటుచేశారు. ఈ మెప్మా బజార్ లో స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను దుకాణాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా విక్రయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి టౌన్ ప్రెసిడెంట్ తిక్కిరెడ్డి నేతాజీ, అబ్బిరెడ్డి చంటి, దినేష్ బాబు, అబ్బాయివెంకన్న, కోకా అంజిబాబు, నల్లా చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

సామాన్యులపై రిజిస్ట్రేషన్ భారం

- జిల్లాలో భూముల విలువ గణనీయంగా పెంపు
- జనవరి 1 నుంచి అమలులోకి కొత్త ఛార్జీలు



ప్రజాశక్తి - రాజోలు

అమలాపురం పట్టణంలో కమర్షియల్ ఏరియాకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయించిన ప్రస్తుతం గజం ధర రూ.29 వేలు. దీనికి సంబంధించి రిజిస్ట్రేషన్ రూపంలో బయట వ్యక్తులకు విక్రయిస్తే రిజిస్ట్రేషన్ ఫీజు 7.5 శాతం చొప్పున గజం ధర రూ.2,175 అవుతుంది. ప్రభుత్వం 15 శాతం భూమి విలువ పెంచితే ఈ ప్రాంతంలో గజం ధర అదనంగా రూ.4,350 చొప్పున పెరుగుతుంది. అప్పుడు గజం విలువ రూ.33,500 అవుతుంది. ఈ విధంగా చూస్తే దీనిపై రిజిస్ట్రేషన్ చేయించేందుకు గజానికి రూ.2,175 అవుతుంది. అంటే రిజిస్ట్రేషన్కు చెల్లిస్తున్న దానికన్నా గజానికి అదనంగా రూ.326 కట్టాల్సి ఉంది.

రాజోలు నియోజకవర్గంలో గల్ఫ్ దేశాలలో ఉపాధికోసం వెళ్ళి ఆర్థికంగా స్థిరపడిన వారి సంఖ్య ఎక్కువ. దీంతో మలికిపురం ప్రాంతంలో భూముల ధరలు అధికం. ముఖ్యంగా మలికిపురం పట్టణంలో వాణిజ్య ప్రాంతంలో గజం ధర రూ.16 వేల వరకూ ఉంది. ప్రభుత్వం ధరలు పెంచితే అది రూ.18,400 అవుతుంది. రిజిస్ట్రేషన్ చార్జి, ఇతర ఫీజులు కలిపి ఇప్పటి వరకు రూ.1,200లు కాగా, ఇక నుంచి రూ.1,300 చొప్పున కానుంది. రావులపాలెం గ్రామ పంచాయతీ అయినప్పటికీ వ్యాపార పరంగా అగ్రస్థానంలో ఉంది. ఇక్కడ భూముల ధరలు వాణిజ్య ప్రాంతాల్లో గజం ధర రూ.9 వేల నుంచి రూ.15 వేల వరకు ఉన్నాయి. రూ.15 వేలు ఉన్న ప్రాంతంలో ప్రస్తుతం గజం రిజిస్ట్రేషన్ ధర రూ.1,125. ఇప్పుడు ప్రభుత్వం భావిస్తున్నట్టుగా వాణిజ్య ప్రాంతాలలో భూములు ధరలను 15 శాతం పెంచితే గజం ధర అదనంగా రూ.2,250 పెరగనుంది. ఈ ప్రకారం రిజిస్ట్రేషన్ విలువ గజానికి రూ.1,293 పెరగనుంది. అంటే రిజిస్ట్రేషన్ రూపంలో గజానికి రూ.168 వరకు ప్రభుత్వానికి ఆదాయం రానుంది.

తారుమారుకానున్న భూముల క్రయవిక్రయాలు

రాష్ట్రప్రభుత్వం భూముల విలువలు అలాగే రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచేందుకు తీసుకోబోతున్న నిర్ణయం జిల్లాపై తీవ్రప్రభావం చూపనుందంటున్నారు. జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ, రెవెన్యూశాఖ అధికారులు విలువలు, ధరల పెంపుపై చేసిన ప్రతిపాదనలకు సర్కారు గ్రీన్‌సిగ్నల్ జారీచేయడంతో అంతటా ఆందోళన మొదలైంది. ఆరు నెలల క్రితమే జిల్లాలో భూముల విలువలను, రిజిస్ట్రేషన్ చార్జీలను భారీగా పెంచారు. వాటి నుంచి ఇప్పుడిప్పుడే కొలుకుంటున్న రియల్ ఎస్టేట్ వ్యాపారంపై సర్కారు తాజా నిర్ణయం పిడుగుపాటుకు గురిచేసింది. అమలాపురం, కొత్తపేట, రాజోలు, మలికిపురం, రావులపాలె, రామచంద్రపురం సబ్‌రిజిస్ట్రార్ల పరిధిలోని వ్యవసాయ, వ్యవసాయేతర భూముల విలువలు గణనీయంగా పెరిగే అవకాశాలున్నాయంటున్నారు. ఇప్పటికే ఇక్కడి భూముల ధరల సవరణ కమిటీలు ధరల పెంపుపై సర్కారుకు ప్రతిపాదించారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధరలు, డిమాండ్‌కు అనుగుణంగా ధరల పెంపుపై అధికారులు పకడ్బంధీగా ప్రతిపాదనలు రూపొందించారు. జిల్లాల వారీగా జెసిల పర్యవేక్షణలో భూముల ధరల్ని ఖరారు చేసేలా మార్గదర్శకాలు జారీ చేశారు. విలువల సవరణ ప్రతిపాదనలకు జిల్లా కమిటీల ఆమోదం తెలిపిన తర్వాత ఈ నెల 20న సబ్-రిజి స్ట్రార్ కార్యాలయాల నోటీసు బోర్డుల్లో కొత్త ధరల ప్రజలకు అందుబాటులో ఉంచుతారు. ఈ నెల 24వ వరకు అభ్యంతరాలు/సలహాలు, సూచనలు స్వీకరిస్తారు. అభ్యంతరాల పరిశీలన ఈ నెల 27వ తేదీ వరకు జరుగుతుంది. 2025 జనవరి 1 నుంచి కొత్త రిజిస్ట్రేషన్ విలువలు అమలు చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని జిల్లా రిజిస్ట్రార్లను ఆదేశిస్తూ రాష్ట్ర రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ ఐజీ శేషగిరిబాబు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ మార్గ దర్శకా లకు అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. తాజా నిర్ణయంతో ప్రస్తుత ధరలపై 10 నుంచి 15శాతం వరకు ధరలు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు

పట్టణ ప్రాంతాల్లో గణనీయంగా పెంపు

జిల్లా కేంద్రమైన అమకాపురం ముఖ్య పట్టణాల్లో భూముల విలువలను గణనీయంగా పెరగబోతున్నాయి. ప్రస్తుతం రూ.50 లక్షలు విలువైన ఫ్లాట్ కొనుగోలు చేస్తే రిజిస్ట్రేషన్ చార్జీలు రూ.4 లక్షలు. ఇప్పుడు దాని విలువ 30 శాతం పెరిగితే రిజిస్ట్రేషన్ చార్జీలు అదనంగా రూ.2.50 లక్షలు.. అంటే రూ.6.50 లక్షలు కట్టాల్సి వస్తుంది. రాజోలు రూరల్ ప్రాంతంలో రూ.30 లక్షల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే ప్రస్తుతం రూ.2.40 లక్షలు అవుతుండగా.. అవి రూ.3 లక్షలకు పెరగనున్నాయి. ఇలా అన్ని చోట్లా భూముల విలువను బట్టి రేట్లు భారీగా పెరిగిపోనున్నాయి. జనవరి 1 నుంచి ఈ పెరుగుదల అమల్లోకి రానుంది. ఈ మేరకు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఇటీవల మెమో, ప్రొసీడింగ్స్ జారీ చేశారు.. ధరల పెంపుతో ప్రస్తుతం అపార్ట్‌మెంట్‌ల క్రయ విక్రయాలు సైతం భారం కాబోతున్నాయంటున్నారు.

ఉపాధిపై గొడ్డలి పెట్టు

భూములు, రిజిస్ట్రేషన్‌ల పెంపు నిర్ణయం ఉపాధి రంగంపై తీవ్ర ప్రభావం చూపనుందంటున్నారు. జిల్లావ్యాప్తంగా వందలాది మంది రియల్ ఎస్టేట్ వ్యాపారంపై ఆధారపడి జీవిస్తున్నారు. అలాగే రియల్ ఎస్టేట్ వ్యాపారం కారణంగా ప్రభుత్వానికి కూడా పెద్దమొత్తంలో ఆదాయం సమకూరుతోంది. ఆరు నెలల క్రితం పెంచిన ధరల కారణంగా కొంతమేరకు రియల్ వ్యాపారం తగ్గిపోయిందంటున్నారు. మళ్ళీ గోరు చుట్టపై రోకలి పోటులాగా భూముల విలువలు, రిజి స్ట్రేషన్ చార్జీలు పెరగబోనుండడంతో ఇక రియల్ ఎస్టేట్ దందా కుదేలు కానుందంటున్నారు. కరోనా ప్రభావం నుంచి కోలుకుంటున్న రియల్ ఎస్టేట్ రంగం ధరల పెంపు నిర్ణయంతో కుప్పకూలిపోయే అవకాశాలు లేకపోలేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఈ వ్యాపారంపై ఆధారపడ్డ వారంతా ప్రత్యామ్నా య ఉపాధి వెతుక్కోవాల్సిన పరిస్థితి తప్పకపోవచ్చంటున్నారు.

క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి : డిఇఒ



రావులపాలెంలో మోటివేషన్ తరగతులకు హాజరైన డిఇఒ షేక్ సలీంబాషా

ప్రజాశక్తి- రావులపాలెం

ప్రతీ విద్యార్ధి క్రమశిక్షణ కలిగి విద్యనభ్యశించినట్లయితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాషా అన్నారు. స్థానిక కాస్మోపాలిటన్ రిక్రియేషన్ క్లబ్ లో గురువారం విక్టరీ సంస్థల అధినేత గొలుగూరి వెంకటరెడ్డి సౌజన్యంతో ఉన్నతపాఠశాలల ఎస్ఎంసి ఛైర్మన్లు నందం వీరవెంకట సత్యనారాయణ, కోట సోమేశ్వరరావు ఆధ్వర్యంలో 10 వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన మోటివేషన్ తరగతులకు ముఖ్యఅతిథులుగా డిఇఒ డాక్టర్ షేక్ సలీం బాషా, ప్రధాన వక్త ఆకెళ్ల రాఘవేంద్ర (హైదరాబాద్) హాజర య్యారు. రాఘవేంద్ర విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ తీసుకుని పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చేలా విద్యార్థు లకు మనోధైర్యాన్ని కల్పించారు.విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, గురువులకు పేరుప్రఖ్యాతులు తీసుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సిఆర్‌సి అధ్యక్షులు టి.నాగమోహన్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి అశోక రెడ్డి, జడ్పిటిసి సభ్యులు కుడుపూడి శ్రీనివాసరావు, ఎంఇఒలు ఆర్.నాగ కుమా ర్, బి.శ్రీనివాసరాజు, మన్యం వర్ధన్‌రావు, జిల్లా సిఎంఒ బివివి.సుబ్రహ్మణ్యం, ఎఎల్ఎస్‌సి కోఆర్డినేటర్ రమేష్ బాబు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి ఛైర్మ న్లు, ఎమ్మార్సీ సిబ్బంది, విద్యార్థులు హాజరయ్యారు.

విధుల్లో అలసత్వం వహించ వద్దు: డిఇఒ

అయినవిల్లి : ఉపాధ్యాయులు తమ విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని డిఇఒ డాక్టర్ షేక్ సలీం భాష అన్నారు. మండలంలోని క్రాప మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, తత్తరమూడి ఎంపియుపి పాఠశాల, కె.జగన్నాధపురం జడ్‌పి ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తత్తరమూడి ప్రాథమికోన్నత పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యా యుడు ఏ విధమైన సెలవు చీటీ లేకుండా గైరహాజర్ కావడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై సంబంధిత ఉపాధ్యాయుడు నుంచి ఎంఇఒ కె.వెంకటేశ్వరరావును వివరణ తీసుకోవాల్సిందిగా సూచించారు.

సమస్యలపై అధికారులను నిలదీత



నిరసన తెలుపుతున్న ఎంపిటిసి సభ్యుడు శ్రీధర్

ప్రజాశక్తి - కాట్రేనికోన

మండల పరిషత్తు ఉపాధ్యక్షులు సానబోయిన నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన కాట్రేనికోన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు వివిధ సమస్యలపై అధికారులను నిలదీశారు. కుండలేశ్వరం ఎంపిటిసి సభ్యులు అక్కల శ్రీధర్ మాట్లాడుతూ తమ గ్రామంలో మండల పరిషత్ పాఠ శాల భవనం నిర్మించకుండా విద్యాశాఖ అధి కారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, గత ప్రభుత్వం లోనే 15 లక్షల మంజూరైన పట్టించుకోవడంలేదని ధ్వజ మెత్తారు. పిల్లలు కటిక నేల మీద కూర్చుంటున్నారం టూ అధికారుల వైఖరిని నిరసిస్తూ ఎంపిటిసి సభ్యుడు సమావేశం హాలులోనే నేలపై బైఠాయించారు. పలువురు సభ్యులు గ్రామాల్లో సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. సమావేశాలకు అధికారులు గైర్హాజరుఅవడంపై కాట్రేనికోన సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ నిరసన తెలుపగా గైర్హాజర్ అయిన అధికా రులపై చర్యలకు కలెక్టర్‌కు నివేదించామని ఎంపిడిఒ వెంకటాచలం సమాధానం ఇచ్చారు. సమావేశంలో జడ్పిటిసి సభ్యులు నేల కిషోర్, వైస్ ఎంపిపి ఏడిద అరుణ, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా వ్యాఖ్యలపై ఆగ్రహ జ్వాల

వివిధ ప్రజాసంఘాలు, కాంగ్రెస్ పార్టీ నాయకుల నిరసన



గడియార స్తంభం సెంటర్లో నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి - యంత్రాంగం

రాజ్యాంగం రచయిత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రజాసంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

అమలాపురం: పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ని అవహేళన చేస్తూ మాట్లాడిన కేంద్రమంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి తక్షణం భర్తరఫ్ చేయాలని, అమిత్ షా దేశ ప్రజలకు, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురం గడియారం సెంటర్ వద్ద కెవిపిఎస్, దళిత, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి టి.నాగ వరలక్ష్మి, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసి రావు మాట్లాడుతూ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం భారత రాజ్యాంగం పట్ల ఆర్ఎస్ఎస్ కి ఉన్న అవగాహన అర్థం అవుతోందన్నారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ని పార్లమెంటులో ఎగతాళి చేసి అహంకారంగా మాట్లాడటం దుర్మార్గమైన దారుణమైన అహంకార చర్య అని అన్నారు. ఈ మతోన్మాద చర్యను తీవ్రంగా ప్రజలు, ప్రజాతంత్ర వాదులందరూ ఖండించాలన్నారు. అమిత్ షా క్షమాపణ చెప్పాలన్నారు. నేటి మనువాద మతోన్మాద ప్రభుత్వంలో రాజ్యాంగంపై, ప్రభుత్వరంగ సంస్థలపై దాడి చేస్తున్నారన్నారు. ఈ దాడులను వ్యతిరేకిస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవలిసిన అవసరం ఉందన్నారు. తక్షణమే అమిత షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు జి.హరీష్‌కుమార్, పొలమూరు శ్రీనివాసరావు, జి.మురళి, విజయ్, బాలకృష్ణ, దైవవాణి తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్రం హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ శ్రేణుల గురువారం నిరసన తెలిపాయి. పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు అమలాపురం ఈదరపల్లి వంతెన వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ అంబేద్కర్ పై కేంద్రం హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు బిజెపి అహంకారానికి నిదర్శనమన్నారు. భారత రాజ్యాంగానికి ఇది ఘోర అవమానమన్నారు. దళిత, గిరిజన, బిసి మైనారిటీ ప్రజల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. రాజ్యాంగ నిర్మాతను ప్రతిసారి బిజెపి హేళన చేస్తోందని అన్నారు. వెంటనే కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. డిసిసి అధ్యక్షులు చిట్టిబాబు, ఎఐసిసి మెంబర్ చీకట్ల అబ్బాయి, పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస్, అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. పిసిసి అధికార ప్రతినిధి ముషిణి రామకృష్ణరావు, ఎఐసిసి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ మాచవరపు శివన్నారాయణ, ధోనిపాటి విజయలక్ష్మి, జిల్లా బిసి సెల్ ఛైర్మన్ కుడుపూడి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ములపర్తి మోహనరావు, మండల అధ్యక్షులు అప్పన శ్రీరామకష్ణ, మహామద్ షకీలా, పేరి శర్మ, తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం**: రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను ద్రాక్షారామ అంబేద్కర్ సెంటర్లో దహనం చేశారు. అమిత్ షా ను క్యాబినెట్ పదవి నుంచి తొలగించాలనీ దళిత ప్రజా సంఘాలు డిమాండ్ చేసేయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంటపల్లి భీమశంకరం, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధు, జై భీమ్ సంక్షేమ సేవా సంఘం నాయకులు గుబ్బల శ్రీను, వెంటపల్లి రామకష్ణ, కెవిపిఎస్ జిల్లా నాయకులు నూకల బలరాం తదితరులు మాట్లాడుతూ అంబేద్కర్ ను అవమానించడం అంటే దేశ ప్రజలను అవమానించడమే అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు చింత రాజారెడ్డి, కెవిపిఎస్ సత్తిబాబు, కె.సింహాద్రి, డి.అబ్రహం, కె.సత్తిబాబు, పి.బాలకృష్ణ, జి.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొని అమిత్ షా దిష్టిబొమ్మను మెయిన్ రోడ్ లో దహనం చేశారు. **ఉప్పలగుప్తం:** అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం మాల మహానాడు నాయకుడు కుంచే బాబులు ఆధ్వర్యంలో గోపవరం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు నాయకులు ఆందోళన చేపట్టారు..అమిత్ షా వ్యాఖ్యలు నిరసిస్తూ అమిత్ షా చిత్రపటాలను తగులు పెట్టారు. ఆందోళనలో మాల మహానాడు నాయకులు అంబేద్కర్ యువజన సంఘాలు పాల్గొన్నాయి. **ముమ్మిడివరం:** పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కెవిపిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు జి. దుర్గా ప్రసాద్ డిమాండ్ చేశారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు అవరణ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్ మండల శాఖ అధ్యక్షుడు యలమంచిలి బాలరాజు అద్వర్యంలో అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళనలో పాల్గొన్న దుర్గా ప్రసాద్ మాట్లాడారు. ఈ నిరసన లో మహిళా సంఘం నాయకులు సత్యవతి, మల్లీశ్వరి, సుజాత, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దొమ్మేటి వీర రాఘవులు, కె.లక్ష్మణ్, కొప్పిశెట్టి గణేష్, రాయుడు వీర్రాజు, జోసెఫ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.



ద్రాక్షారామ అంబేద్కర్ సెంటర్లో అమిత్ షా దిష్టిబొమ్మ దహనం



అమలాపురంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల నిరసన



గోపవరంలో అమిత్ షా చిత్రపటాలను దహనం చేస్తున్న ఆందోళనకారులు



ముమ్మిడివరంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసన

కార్టూ'నిజం'



జారుడుబల్లపై రూపాయి

కొత్త కనిష్టం వద్ద ముగింపు

'జలజీవన్'తో ప్రతి ఇంటికీ తాగునీరు



శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎంఎల్ఎ బండారు

ప్రజాశక్తి - ఆలమూరు

జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు చేసి తాగునీటిని అందిస్తామని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పేర్కొన్నారు. మండలంలోని మూలస్థాన అగ్రహారం ఇందిరా కాలనీలో 60 వేల లీటర్ల మంచినీటి సామర్థ్యంతో రూ.37.10 లక్షల జల జీవన్ మిషన్ నిధులతో నిర్మిస్తున్న రక్షిత మంచినీటి ట్యాంకు నిర్మాణానికి ఎంఎల్ఎ కూటమి శ్రేణులతో కలిసి భూమి పూజ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ తాగునీటిని ఇంటింటికీ అందించడం కూటమి ప్రభుత్వానికే సాధ్యం అవుతుందన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు చేసి తాగునీటిని అందిస్తామని,కుళాయిల ద్వారా నాణ్యమైన తాగునీరు అందించాలన్నదే కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు మంచినీటి సరఫరాపై ప్రత్యేక దష్టి పెట్టారన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పని చేయాలనే తపన ఉన్న అధికారులు మన నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వంలో కనీసం పాడైపోయిన పైప్ లైన్లను కూడా శుభ్రం చేయలేని పరిస్థితి ఉండేదన్నారు. ఎన్నో ఏళ్లుగా మంచినీటి ట్యాంకు కొరకు ఎదురుచూస్తున్న కాలనీ ప్రజలకు రక్షిత మంచినీటి ట్యాంకు నిర్మాణానికి ఎంఎల్ఎ భూమి పూజ చేయడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎంఎల్ఎ బండారుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్థానికంగా గల విఘ్నేశ్వరుని ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే స్థానిక మహిళలు పలు సమస్యలను ఎంఎల్ఎ దృష్టికి తీసుకుని రావడంతో వీటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లంక వరప్రసాద్, మండల డిసి అధ్యక్షులు మెర్ల గోపాలస్వామి, కూటమి నాయకులు ఈదల సత్తిబాబు, గానుగుల చిన్న, వెత్సా సుబ్బారావు, లాలం శ్రీనివాసరావు, పిల్లి ఆంజ నేయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పలు చోట్ల ఉపాధి గ్రామసభలు

ప్రజాశక్తి - యంత్రాంగం

పలుచోట్ల గురువారం ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామ సభలు నిర్వహించారు.

ఆలమూరు: మండలంలోని మడికి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామ సభ నిర్వహించారు. గ్రామ ఎంపిటిసి సభ్యుడు ఉంద్రాజవు వెంకన్న బాబు అధ్యక్షతన నిర్వహించిన సభలో సోషల్ ఆడిట్ డిఆర్‌పి డి.బాబూరావు పాల్గొని మాట్లాడుతూ 2023-24 ఆర్థిక ఏడాదికి సంబంధించి గ్రామంలో జరిగిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీలో సేకరించిన పనుల వివరాలను చదివి వినిపించారు. అనంతరం నూతనంగా మంజూరైన జాబ్ కార్డులను ఎంఇఒ సుబ్బరాజు తదితరులు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి వెంకటరత్నం, పిఒ పివివివి.ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ గన్నియ్య, విఎస్ఎ సిహెచ్.రమేష్, మెట్లు, ఉపాధి కూలీలు, తదితరులు, పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం: కోరుమిల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఆచంట సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఉపాధి హామీ తనిఖీ గ్రామసభలో ఎస్ఆర్‌పి ఇ.కనకారావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి డిఆర్‌పి బి.శ్యాం గ్రామంలో జరిగిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ లో సేకరించిన పనుల వివరాలను సభలో చదివి వినిపించారు. ఈ గ్రామ సభలో ఎంపిటిసి సభ్యులు వెంకటేశ్వరరావు, గ్రామ కార్యదర్శి కామేశ్వరరావు, ఎన్ఆర్ఇజిఎస్ ఎపిఒ రవి కిరణ్, జెఇ పి రజిత్ సింగ్, టెక్నికల్ అసిస్టెంట్ల జె. లోవరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ సలాది సుబ్బారావు,మెట్లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

'మానవత మూర్తుల' సేవలు అభినందనీయం

ఎంఎల్ఎ దేవ వరప్రసాద్



హాస్టల్ విద్యార్థులకు పరుపులు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ

ప్రజాశక్తి - రాజోలు:

మానవత మూర్తులు గ్రూప్ చేస్తున్న స్వచ్ఛంద సేవలు అభినందనీయమని రాజోలు ఎంఎల్ఎ దేవ వర ప్రసాద్ అన్నారు. గురు వారం రాజోలు (శివకోటి 18 ఎకరాల) ఎస్‌సి బాలికల గురుకుల పాఠశాల నందు 200 మంది హాస్టల్ విద్యా ర్థులకు మానవత మూర్తులు గ్రూప్, ఇతర స్వచ్ఛంద సంస్థల సహకారంతో సమకూర్చిన పరుపులు, దిండ్లు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ మానవత మూర్తులు గ్రూప్ సేవలు అభినందనీయ మన్నారు. పాఠశాల విద్యార్థులకు బెడ్ లు పంపిణీ చేయడం హర్షనీయమన్నారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని సహకరించిన సామాజిక సేవా కార్యకర్త మానవత మూర్తులు గ్రూప్ ఫౌండర్ బోనం రాజుని ఎంఎల్ఎ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెదకాపు, రాజోలు నీటి సంఘం డిసి ఛైర్మన్ పెనిశెట్టి బుజ్జి కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మనస్థాపానికి గురై విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన గురువారం రమణక్కపేటలో చోటు చేసుకుంది. స్థానికులు వివరాల ప్రకారం 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని చదువుపై దృష్టి పెట్టాలని తల్లి మందలించింది. దీంతో ఆ విద్యార్థిని మనస్థాపానికి గురై పురుగుల మందు తాగింది. వెంటనే ఆమెను వైద్యం కోసం కాకినాడ తరలించినట్లు స్థానికులు తెలిపారు.

600 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని తూర్పుపాకలు గ్రామంలో గురువారం నిర్వహించిన దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ అర్జునరావు తెలిపారు. దీనికి సంబంధించి ఒకరిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

పురుగు మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

కుటుంబ కలహాల నేపథ్యంలో పురుగు మందు తాగిని వ్యక్తి మృతి చెందాడు. మండలంలోని తాటిపర్తి గ్రామం ఎన్‌టిఆర్ కాలనీకి చెందిన రౌతు నరసయ్య (33) తన భార్యతో తగాదా పడి తన వ్యవసాయ పొలంలో ఈ నెల 18వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో తన కుటుంబ సభ్యులు ప్రత్తిపాడు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రాథమిక వైద్యం అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడ జిజిహెచ్‌కి తరలించారు. అయితే చికిత్స పొందుతున్న నేపథ్యంలో అతని ఆరోగ్యం విషమించి బుధవారం రాత్రి మృతి చెందినట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. మృతుని తండ్రి సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రాజానగరం

శ్రీరాంపురం రహదారిలో గురువారం రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. దీనిపై బొమ్మూరు ఎస్ఐ ప్రియ కుమార్ తెలిపిన వివరాలివి. చుక్కా శ్రీను (38) శ్రీరాంపురం అత్తారింటికి వెళుతుండగా దివాన్ చెరువు సెంటర్లో బివిసి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి లిఫ్ట్ అడిగి బైకు ఎక్కాడు. చైతన్య టెక్నో స్కూల్ సమీపంలో బైకు అదుపు తప్పి ఇద్దరూ పడిపోయారు. శ్రీను తలకు బలమైన గాయం తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలైన ఇంజనీరింగ్ విద్యార్థిని రాజమహేం ద్రవరం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. శ్రీనుకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ట్యాంకర్ నుంచి యాసిడ్ లీక్

ప్రజాశక్తి - రాజానగరం

రాజానగరం జాతీయ రహదారి జిఎస్ఎల్ మెడికల్ కళాశాల జనరల్ ఆసుపత్రి సమీపంలో ట్యాంకర్ లారీ యాసిడ్ లీకై ప్రమాదం తప్పింది. విశాఖపట్నం నుండి దేవరపల్లి యాసిడ్ లోడ్‌తో లారీ వెళుతుండగా మెడికల్ కళాశాల సమీపంలో రెండు చోట్ల లీకైంది. దీంతో యాసిడ్ ట్యాంక్ నుండి రహ దారిపై పొగలు విరజిమ్మితూ కారిపోయింది. రహ దారిపై ప్రయాణిస్తున్న వారికి కొద్దిగా కళ్ల మంటలు దురదలు వచ్చాయి. రాజమహేంద్రవరం, కోరుకొండ నుంచి అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు వ్యాపించకుండా అదుపు చేశారు. ట్యాంకర్ నుండి లీక్ అవుతున్న రెండు ప్రదేశాల యా సిడ్ సాంద్రతను నీళ్లతో తగ్గించుకుంటూ సమీపంలో రహదారి ప్రక్కన ఉన్న డ్రైనేజీ లోకి పంపారు.

ధాన్యం డబ్బుల కోసం ఫిర్యాదు

ప్రజాశక్తి - సీతానగరం

ధాన్యం కొనుగోలు చేసిన ఏజెంట్ డబ్బులు ఇవ్వకపోవడంతో గురువారం సీతానగరం పోలీస్ స్టేషన్‌లో బొబ్బిల్లంక గ్రామానికి చెందిన రైతులు పెండ్యాల అవిస్వామి, దాసరి వీరాస్వామి ఫిర్యాదు చేశారు. కొవ్వూరు మండలం పశివేదల గ్రామానికి చెందిన దుద్దిపూడి సూరిబాబు ధాన్యం కొనుగోలు ఏజెంట్. ఆయన అవిస్వామి వద్ద రూ.68 లక్షల మొక్కజొన్న ధాన్యం తీసుకుని రూ.45 లక్షలకు రెండు చిక్కులు ఇచ్చాడు. ఇంకా రూ.23 లక్షలు ఇవ్వాల్సి ఉంది. వీరాస్వామి వద్ద ధాన్యం కొనుగోలు చేసిన రూ.21 లక్షల సొమ్ములు ఇవ్వలేదు. దీంతో డబ్బులు ఇవ్వాలని రైతులు అడిగారు. డబ్బులు ఇవ్వకపోగా సూరిబాబు బెదిస్తున్నాడని బాధిత రైతులు ఫిర్యాదు చేశారు. సీతానగరం ఎస్ఐ రామ్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బైకుల చోరీపై ఫిర్యాదులు

ప్రజాశక్తి - సీతానగరం

బైకులు చోరీకి గురైనట్లు ఉండేశ్వరపురం గ్రామానికి చెందిన కుప్పల యేసుబాబు, చింతా సత్యనారాయణ గురువారం సీతానగరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. యేసుబాబు, సత్యనారాయణకు చెందిన బైకులను ను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారని ఫిర్యాదు చేశారు. సీతానగరం ఎస్ఐ రామ్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

కత్తులతో యువకుల దాడి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

గొల్లప్రోలులో ఇద్దరు యువకులు కత్తులతో ఇద్దరిపై దాడి చేశారు. సాయిబాబా గుడి వద్దకు కత్తులతో చేరుకుని సూరంపేటకు చెందిన ఎ.వీరబాబు(37), దళితపేటకు చెందిన జి.నాగేశ్వరరావు(53)లపై దాడి చేశారు. ఈ దాడిలో వారు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు బాధితులను పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దాడి మద్యం మత్తులో జరిగిందా? లేదా గంజాయి మత్తులో జరిగిందా? అనే దానిపై వివరాలు తెలియాల్సి ఉంది.

రోడ్డు నిర్మాణం పరిశీలన

ప్రజాశక్తి - రావులపాలెం

గోపాలపురంలో నూతనంగా నిర్మాణం చేస్తున్న సిసి రోడ్డు పనులను రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ గురువారం ఆకుల రామకృష్ణ ఎన్‌డిఎ కూటమి నాయకులతో పరిశీలించి నాణ్యత ప్రమాణాలతో రోడ్డు నిర్మాణం చేయాలన్నారు. ఎ. కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షుడు తోట స్వామి తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఉచిత ఇసుక సరఫరాకు చర్యలు

ప్రజాశక్తి - అమలాపురం

భవన నిర్మాణ రంగానికి ఊతం ఇచ్చే దిశగా డిమాండ్ కు అనుగుణం గా ఉచిత ఇసుక సరఫరా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ కమిటీ సభ్యులకు సూచించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం సభ్యులతో నిర్వహించారు. ఈ సందర్భంగా సెమీ మెకనైజ్డ్ ఇసుకరీచులు టెండర్ కండిషన్స్ అంశం, కొత్తగా గుర్తించిన ఇసుకరీ చుల అనుమతులు జారీ గురించి, పట్టా భూములలో ఇసుక త్రవ్వకాలు నిర్వహణపై చర్చ, చింత లూరు లంక రీచ్ నుంచి ఇసుక త్రవ్వకాలు నిర్వ హణ, మల్లేశ్వరం ఇసుక రీచు నిర్వహణ, మండల ప్రాంతీయ, స్థాయి టాస్క్ ఫోర్స్ బృందాలు బలోపే తం ఇసుక లభ్యత, సరఫ రా అంశాల పురోగతిపై సమీక్షించారు. జిల్లా వ్యా ప్తంగా ప్రస్తుతం ఎనిమిది రీచ్‌లలో మనుషుల ద్వా రా ఇసుక తవ్వకాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. వీటిలో పులిదిండి, ఆత్రేయ పురం ఊబలంక, వద్దిపర్రు-2, పొడగట్లపల్లి, అంకంపాలెం -2, నార్కెట్ మిల్లి కపిలేశ్వరపురం ఓపెన్ రీచులలో ఇసుక తవ్వకాలు జరుగుతున్నా యన్నారు. టెండర్ ద్వా రా ఇసుక తవ్వకాలు కొరకు నియమించిన ఏజెన్సీలు వర్క్ ఆర్డర్ ఇచ్చిన మూడు రోజులలో తప్పని సరిగా తవ్వకాలు ప్రారం భించేలా చర్యలు చేప ట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇసుక స్టాక్ యార్డ్ లకు ఇసుకను తరలించి అందుబాటులో ఉంచు తూ యథావిధిగా విక్ర యాలు కొనసాగించాల న్నారు ఇసుక వంటి సహ జవనరుల వెలికితీత విని యోగంలో గనులు భూగ ర్భ శాఖ పాత్ర కీలకమ న్నారు. భవన నిర్మాణ రంగానికి ఊతం ఇచ్చే విధంగా ఉచిత ఇసుక పాలసీ నీ పారదర్శకంగా నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. అనుమ తించిన ఇసుక రీచుల నుండి తవ్వకాలు పూర్తి స్థాయిలో నిర్వహిస్తూ సర ఫరా కై చర్యలు గైకొనాల న్నారు. ఉచిత ఇసుకను తీసుకువెళ్లి ఎవరైనా విక్ర యించడం నిల్వ చేస్తు న్నట్లు గుర్తించిన యెడల చట్టపరమైన చర్యలను తీసుకోవాలన్నారు గ్రామ పరిధిలో వ్యక్తిగత అవస రాలకు సమూహ నిర్మాణ పనుల కోసం వినియోగ దారులు ఇసుకను ఎడ్ల బండి లేదా ట్రాక్టర్ ద్వారా మనుషుల ద్వారా తవ్వ కాలు నిర్వహించి తరలిం చుకోవాలన్నారు. జిల్లాలో అక్రమ ఇసుక త్రవ్వకాలు రవాణా నిల్వ బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్నట్లయితే కఠినమైన చర్యలు చేపట్టనున్నారు ఇసుక బిఓటు నివారించే విధంగా ఎన్ఫోర్స్‌మెంట్ లు మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు కంట్రోల్ రూమ్ నుంచి నిరంతర పర్యవేక్షణ చేపట్టి అక్రమ ఇసుక రవాణాను పూర్తి స్థాయిలో నిరోధించాలన్నారు. ఉచిత ఇసుక సరఫరాలో ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ప్రభుత్వ చిన ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ప్రతి ఏజెన్సీ రోజువారీగా కనీసం 500 మెట్రిక్ టన్నుల ఇసుక తవ్వ కాలు నిర్వహించాలని అంతకన్నా తక్కువ స్థాయిలో తవ్వకాలు నిర్వహిస్తే ఏజెన్సీని రద్దు చేస్తామన్నారు. నూతనంగా వశిష్ట గౌతమి నదులలో ఏడు రీచ్ లను గుర్తించడం జరిగిందని, వాటిలో పేరవరం, వెలిచేరు, రాజవరం, గోపాలపురం 1,2, మెర్లపాలెం, తాడిపూడి రీచులు ఉన్నాయన్నారు. పట్టా భూములలో ఇసుక తవ్వకాలకు సంబంధించి సంబంధిత పట్టాదారుని ద్వారా దరఖాస్తులు స్వీకరించి సర్వే, తదితర అనుమతుల కొరకు చర్య లు చేపట్టాలన్నారు. నూ తనంగా ప్రతిపాదించిన రీచులకు నదీ సంరక్షణ అధికారి అనుమతి డిజిపిఎస్ సర్వే, మైనింగ్ ప్లాను పర్యావరణ అనుమతులు త్వరితగతిన వచ్చే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. రవాణా ఛార్జీలు ఎక్కువ గా వసూలు చేస్తున్నారనే అభియోగాలు ఇకపై ఉత్పన్నం కాకుండా కమిటీ నిర్దేశించిన ధరలు నిర్దిష్టంగా పాటించే విధంగా లారీలు ట్రాక్టర్ల యాజమాన్యాల తో సమావేశం నిర్వహించి నిర్దేశిత ధరలు వసూలు చేసేలా చర్యలు తీసు కోవాలని జిల్లా రవాణా అధికారి డి.శ్రీనివాసరావును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెసి టి నిషాంతి, జిల్లా గనులు భూగర్భ శాఖ ఎడి ఎల్.వంశీధర్ రెడ్డి, ఆర్‌డిఒలు పి.శ్రీకర్, డి.అఖిల, అడ్మిన్ ఎస్పి ప్రసాద్, డిపిఒ శాంత లక్ష్మి, ఆర్అండ్‌బి .ఎస్ఇ. బి.రాము, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ. సిహెచ్ ఎన్‌వి.కృష్ణారెడ్డి తదిత రులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్ కుమార్

మండల స్థాయి వక్తృత్వ, వ్యాసరచన పోటీల నిర్వహణ

ప్రజాశక్తి - కొత్తపేట

కలెక్టర్ ఆదేశముల ప్రకారం డిసెం బర్ 24 (జాతీయ వినియోగదారుల దినోత్సవం) సందర్భంగా ఎంఇఒ ఎం.హరిప్రసాద్ ఆధ్వర్యంలో మండలంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యా ర్థులకు మండల స్థాయిలో వ్యాసరచన, వక్తృత్వం పోటీలను గురువారం నిర్వహించారు. పరీక్షలు జరుగుతున్న కారణంగా తొమ్మిదో తరగతి విద్యార్థులు మాత్రమే పాల్గొన్నారన్నారు. వక్తృత్వం నందు మొదటి స్థానం జడ్‌పి ఉన్నత పాఠశాల కొత్తపాలెం విద్యార్థి జి.విజయ కుమార్, ద్వితీయ స్థానం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల కొత్తపేట విద్యార్థి డి.యశ్వంత్ శ్రీ సాయి, తృతీయ స్థానం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల కొత్తపేట విద్యార్థి కే.శ్రీ లోకేష్ సాధించారు. వ్యాస రచన నందు మొదటి స్థానం జడ్‌పి ఉన్నత పాఠశాల కొత్తపాలెం 9వ తరగతి విద్యార్థి ఎం.స్టీఫెన్, ద్వితీయ స్థానం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల కొత్తపేట విద్యార్థి పి.దుర్గ ప్రసాద్, తృతీయ స్థానం జడ్‌పి బాలికల ఉన్నత పాఠశాల కొత్తపేట విద్యార్థిని సిహెచ్.సు వర్ణరత్నం సాధించారు. విద్యార్థులు విజేతలుగా గెలుపొందారు. విజేతలు ఈనెల 21న జిల్లా స్థాయిలో నిర్వహించే కార్యక్రమం నందు పాల్గొన వలసినదిగా ఎంఇఒ తెలియ జేశారు. జిల్లాలో జరిగే పోటీల్లో గెలిపొందిన విద్యార్థులకు మొదటి ప్రైజ్ రూ.3 వేలు, సెకండ్ ప్రైజ్ రూ.2వేలు, థర్డ్ ప్రైజ్ రూ.1,500 ఇవ్వనున్నారు.కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా వాడపాలెం హైస్కూల్ సోషల్ టీచర్ పి.సంధ్య, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల టీచర్ వి.సునీతా వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రంకిరెడ్డి రామకృష్ణ, పి.నాగే శ్వరరావు, ఎన్ పల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


కొత్తపేటలో పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

మాచవరంలో 'ఆపరేషన్ స్వేచ్ఛ'

ప్రజాశక్తి - అంబాజీపేట

ఆపరేషన్ స్వేచ్ఛలో భాగంగా మాచవరంలో ఇటుకల బట్టీలు, వివిధ షాపులు, బేకరీలు, హోటళ్ళు, పెట్రోలు బంక్ లు గురువారం తనిఖీ చేసి అధికారులుయజమానులకు అవగాహన కల్పించారు. అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఎ.విజయ్ ప్రకాష్ మాట్లాడుదూ 15 నుండి 18 ఏళ్లలోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్ట ప్రకారం నేరమని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ నుంచి సిఆర్ఎంటి ఎన్.వెంకటేష్, పోలీస్ శాఖ నుంచి కానిస్టేబుల్ శ్రీ రమణ పాల్గొన్నారు.

చిన్నారుల ఎత్తు, బరువు నమోదు

ప్రజాశక్తి - అంబాజీపేట

స్థానిక పిహెచ్‌సి ఆధ్వర్యంలో ఆర్‌బిఎస్‌కె రాష్ట్రీయ బాలుర స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా గురువారం మాచవరం హడ్కో కాలనీ అంగనవాడి సెంటర్లో పిల్లల ఎత్తు, బరువు, ఛాతి, తల చుట్టు కొలతలు తీసుకొని ఆన్ లైన్ చేశామనిసిహెచ్ఓ బి.అప్పారావు తెలిపారు. అదే విధంగా తొండవరం, హైస్కూలు, మాచవరం-2, మాచవరం-4, సచివాలయాలలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో కూడా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్ పి .పరిమళ, ఎఎన్ఎం పల్లవి, హెల్త్ అసిస్టెంట్ డి.నాగేశ్వరరావు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి - యంత్రాంగం

పలు గ్రామాల్లో గురువారం అధికారులు రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు.

కొత్తపేట: ప్రలివెల పంచాయతీ ఆవరణలో సర్పంచ్ సాదే లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో తహశీల్దార్ రాంబాబు పాల్గొన్నారు. కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు చవాలా జగన్నాథం సాదే శ్రీను అధికారులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** రైతు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ పి.చిన్నారావు అన్నారు. వాక తిప్ప , గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామ సర్పంచ్ కొరిపెల్ల వెంకట నాగ స్రవంతి అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో తహసిల్దార్ చిన్నారావు పాల్గొని మాట్లాడారు.


ఎస్‌సి ఉప వర్గీకరణ ఛైర్మన్ మిశ్రాకు వినతిపత్రం అందజేస్తున్న జోగేష్

ఎస్‌సి రిజర్వేషన్లలో రోస్టర్ కోసం వినతి

ప్రజాశక్తి - అయినవిల్లి

ఎస్‌సిల్లో అత్యంత వెనుకబడిన వారికి రిజర్వేషన్ ఫలాలు ముందు అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్‌సి ఉప కులాల ఏక సభ్య కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు ప్రముఖ న్యాయవాది బడుగు భాస్కర్ జోగేష్ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబాటుతనం ఆధారంగా ప్రాధాన్య మార్కులు ఇవ్వడం లేదా రోస్టర్ పద్ధతి పాటించటం ద్వారా ఇది సాధ్య పడు తుందని తెలిపారు. బిసిలలో ఎ,బి,సి,డి వర్గీకరణ విఫలమైన కారణంగానే అత్యంత వెనుకబడిన సామాజిక వర్గం (ఎంబిసి) ఏర్పడిందని తెలిపారు. ఇప్పటికే విఫలమైన పద్ధతిని ఎస్‌సి సామాజిక వర్గానికి వర్తింప జేయాలనే ప్రయత్నం సమస్యను పరిష్కరించదన్నారు. 59 ఉపకులాలను నాలుగు వర్గాలుగా విభజిస్తే అం దరికీ సమన్యాయం అందదని వివరించారు. ఈ కార్యక్రమంలో వస్కా శ్యామ్ సుందర్, పిల్లి కన్నబాబు, బి.వెంకటేష్, బి.అగ్ని, పి.నాని, కుమ్మరి రమణ తదితరులు పాల్గొన్నారు.

ఏకసభ్య కమిషన్‌కు వినతిపత్రం అందజేత

అమలాపురం: ఎస్‌సి ఏకసభ్య కమిషన్‌ను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాలమహానాడు కన్వీనర్ చీకురుమెల్లి కిరణకుమార్ ప్రధాన కార్యదర్శి మాదే ప్రసాదరావు ఆధ్వర్యంలో గురువారం కలసి వినతి పత్రం అందజేశారు. కిరణకుమార్ మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణ పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాలమహానాడు ప్రధాన కార్యదర్శి మాదే ప్రసాదరావు చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సిలను ఎబిసిడిగా వర్గీకరించాలి

వన్ మాన్ కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా కి ఉప్పలగుప్తం మండలం నుండి ఏదైతే సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి ఉన్నదో అదేవిధంగా త్వరలోనే ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరించి జనాభా దామాషా ప్రకారం వారి వారి వాటాలను దక్కే విధంగా చేయాలని విజ్ఞప్తి చేసి వినతులు అందజేశారు. కార్యక్రమంలో మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు సత్తాల దుర్గారావు మాదిగ, నాయకులు పలివెల రాంబాబు మాదిగ అమలాపురం నియోజకవర్గం టిడిపి ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి వంగలపూడి నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

'టైక్వాండో'లో భాష్యం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కొత్తపేట

న్యూ ఢిల్లీలో ఈ నెల 14 15 తేదీలలో నిర్వహించిన జాతీయ స్థాయి టైక్వాండో పోటీల్లో రావులపాలెం భాష్యం స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కోచ్ గుబ్బల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో టైక్వాండో పోటీలో పాల్గొనిన విద్యార్థులు కె.శరత్ తేజ కలర్ బెల్ట్ 31-35 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్, వివేక్ వెంకట సాయిూష్ వర్మ 50-55 కేజీల విభాగంలో సిల్వర్ మెడల్, జి.విష్ణు శ్రీ తేజ 36-40 కేజీల విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు. జాతీయ స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ టీం ఛాంపియన్ షిప్ గెలుపొందింది. మార్షల్ ఆర్ట్స్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కొత్తపేట నియోజకవర్గ ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అభినందించారు. భాష్యం స్కూల్ జోనల్ ఇన్‌ఛార్జి జె.శ్రీనివాసరావు విద్యార్థులకు, కోచ్ సుబ్రహ్మణ్యంకు అభినందనలు తెలిపారు. ఎంఎల్ఎ సత్యానందరావు స్వగృహం వద్ద జరిగిన కార్యక్రమంలోభాష్యం స్కూల్ ప్రిన్సిపల్ జె.సూరిబాబు, చాంప్స్ ప్రిన్సిపల్ జ్యోతిభవాని, కె.సాయి కిరణ్, చిన్నారు.ల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆధారిత బోధనతో మెరుగైన ఫలితాలు

ప్రజాశక్తి- ముమ్మిడివరం

విద్యార్థి స్థాయి ఆధారిత బోధన చేసినప్పుడే విద్యార్థి అభ్యసనలో మెరుగైన ఫలితాలు సాధ్యమౌతాయని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాషా సూచించారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జ్ఞాన జ్యోతి 120 రోజుల సర్టిఫికెట్ కోర్స్ ను డిఆర్పిల పుర్ణ చరణ మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని డిఇఒ ప్రారంభించారు. డిఇఒ మాట్లాడుతూ ఉపాధ్యాయులంతా బోధనలో నైతిక విలువలకు ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు మాట్లాడుతూ జిల్లాలోని 22 మండలాల నుంచి 62 మంది ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, 54 మంది అంగనవాడి సూపర్ వైజర్లకు శిక్షణా ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో సమావేశంలో టైప్ లెక్చరర్ కళావతి, ఐసిడిఎస్ పిఒ విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

విలసవిల్లి రంగా సెంటర్‌లో గల ప్రార్థనాశక్తి ప్రార్థన మందిరంలో గురువారం స్థానిక పాస్టర్ చిక్కం దానియేలు అధ్యక్షతన క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో సర్పంచ్ సలాది ఊర్మిళ దేవి, వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్ దంపతులు చిక్కం పాతిమా లు పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు సలాది సురేఖా రాణి,పాస్టర్ రాము,సంఘ పెద్దలు విశ్వాసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

100 మందికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి కె.గంగవరం

మండలం పామర్రు లో కిరణ్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి 100 మంది వైద్యపరీక్షలు చేశారు. కార్యక్రమం లో డాక్టర్, బృందం కంటి రోగులను పరీక్షించి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సేవా సమితి సభ్యులు రావిపాటి నారా య ణ రావు, దేవరపల్లి సత్యనారాయణ , తూము మాధవరావు, విస్సా ప్రగడ కృష్ణమూర్తి, కిరణ్ కంటి హాస్పటల్ సిబ్బంది, సాయి సేవాదళ్, సంస్థలు పాల్గొన్నాయి.

డిసి ఛైర్మన్ గోపాలస్వామికి అభినందన

ప్రజాశక్తి - ఆలమూరు

మండల నీటి సంఘం డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ గా ఎన్నికైన మెర్ల గోపాలస్వామిని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు మూలస్థానంలో పార్టీ శ్రేణులతో కలిసి గురువారం అభినందించారు. ఛైర్మన్, వైస్ ఛైర్మన్ లను ఎంఎల్ఎ సత్యానందరావు సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ ఛైర్మన్ దునే స్వామి నాయుడు, సొసైటీ మాజీ అధ్యక్షుడు రాయుడు వెంకటస్వామి, రాజమహేంద్రవరం ఆర్వీ రెస్టారెంట్ అధినేత రాయుడు సతీష్, మాజీ సర్పంచ్ గుత్తుల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలో 33/11 కెవి టౌన్ సబ్‌స్టేషన్‌లో టౌన్-2 ఫీడర్ అత్యవసర మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు రామచంద్రపురం డివిజన్ ఎగ్జిక్యూటి ఇంజినీర్ కె.రత్నాలరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం1 గంట వరకు సరఫరా నిలిపివేస్తారన్నారు. గవర్నమెంట్ హాస్పటల్, మోడరన్ కాలేజ్ బిరామకృష్ణ సెంటర్, మోడరన్ కాలేజ్, అంకమ్మ వారి వీధి, గుబ్బలవారిపేట, బస్టాండ్ దగ్గరలో మోడరన్ కాలేజ్, జనరల్ క్లినిక్ ఏరియా ఆసుపత్రి ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు.

గోకులం షెడ్ల నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిధులతో అమలాపురం మండలంలోని పలు గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న గోకులం పాడి పశువుల షెడ్ల నిర్మాణ పనులను ఎంపిడిఒ బాబ్జి రాజు గురువారం తనిఖీ చేశారు. పనుల పటిష్టతను జెఇతో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యతగా చేయాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సచివాల సిబ్బంది ఆయన వెంట ఉన్నారు. **ముమ్మిడివరం:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న క్యాటిల్ షెడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని ముమ్మిడివరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి టిఎస్.వెంకటాచార్య ఆదేశించారు. మండలంలో చిన కొత్తలంక, అన్నంపల్లి, కొత్తలంక గ్రామాల్లో యుద ్ధప్రాతిపదికన నిర్మిస్తున్న క్యాటిల్ షెడ్లను గురువారం ఎంపిడిఒ వెంకటాచారి పరిశీలించారు. నిర్దేశించిన ప్రమాణాలు మేరకు నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ఉపాధి హామీ చట్టం నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా పలు సిసి రోడ్లను పరిశీలించి నిర్ణీత గడువులో పనులు పూర్తి అయ్యే విధంగా చూడాలని సూచించారు. సచివాలయాలను సందర్శించి రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు.ఆయన వెంట ఉపాధి హామీ చట్టం ఎపిఒ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి - అయినవిల్లి

సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని డాక్టర్ లక్ష్మీ సౌజన్య పేర్కొన్నారు. గురువారం పల్లపులంకకు చెందిన మహిళ రెండవ కాన్పు కోసం వీరవల్లిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేరారు. డా. లక్ష్మీ సౌజన్య, స్టాఫ్ నర్స్ శైలజ సాధారణ ప్రసవం చేయగా మగ బిడ్డ జన్మించింది. వైద్యురాలు మాట్లాడుతూ సాధారణ ప్రసవాలను ప్రోత్సహించడం ద్వారా తల్లి, బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారన్నారు.

పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు

ప్రజాశక్తి - ఆలమూరు

మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి గ్రామ పంచాయతీ తరపున తోడ్పాటు అందిస్తామని సర్పంచ్ మార్గాని కరుణ ఏసు అన్నారు. చింతలూరులోని స్థానిక ప్రాథమిక పాఠశాలను గురువారం ఆమె. సందర్శించి పాఠశాలలో మౌలిక వసతులు, విద్యార్థులకు భోజన ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఆమె వారికి పాఠశాల నిర్వాహకులు అందిస్తున్న పౌష్టికాహారం బాగుందని ప్రశంసించారు. విద్యార్థులను పలు వివరాలు అడిగి సంతృప్తికరమైన సమాధానాలు రావడంతో ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల అభివృద్ధికి చింతలూరు పంచాయతీ తరపున వీలైనంతగా కృషి చేస్తానని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉడత వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

NOTICE OF THE DAY FIXED POR SETTLING A SALE PROCLAMATION

ORDER 21 BUAR SE SPC NOTICE

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE RAMACHANDRAPURAM

E.P. No. 103 /2019, O.SNO.92/2017

Between:-

NEMANI J.J.RAM PRASAD ...Decree Holder

And

BILLAKURTHI SESHA RATNAM AND ANOTHER ..Judgement debtor

2. KOTA VIJAYALAKSHMI WIFE OF PRASAD, AGE: 41 YRS, C/O, YENDAMURI DHANA LAKSHMI, HOUSE WIFE, PANINGIPALLI, K. GANGAVARAM MANDAL, RAMACHANDRAPURAM ICIC LIMITS

HEARING DATE

Where as in the above named suit O.S.NO.92/2017 of principal junior civil judge court, Ramachandrapuram, the Decree Holder, has applied for the sale of schedule property In the above E.P that the the day day of **30-12-2024**, has been fixed for settling the terms of the proclamation of Sale and you are here by directed to furnish the value of the property and also posted for your appearance. Os that you have to appear in person or through an Advocate at 10-30 A.M. before the Court reformed above. Otherwise, the above case will be decide exparte

(BY ORDER OF THE COURT)

TANTRAVAHI SUBBA RAO BSCBL

R.V.G.SUBBA RAO BSCBL (Mani Babu) bschl

ADVOCATES FOR PLAINTIFF,

Dt:14-12-2024 Ramachandrapuram

నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం

ఆర్.ఓ.సి. నెం. 12285/2002-ఎ16 తేది. 19-12-2024

వేలం నోటీసు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ ఆధీనములోని వివిధ షాపింగ్ కాంప్లెక్సులలో ఖాళీగా ఉన్న షాపు రూములు (జాబితాలో 8వ కాలము నందు చూపబడిన రిజర్వుడు కేటగిరి షాపులు మినహాయించి) స్వాధీనం చేయబడిన తేదీ నుండి లేదా నగరపాలక సంస్థ నిర్ణయించిన తేదీ లగాయితూ 3 సంవత్సరముల కాలం నెలసరి అద్దె చెల్లించు ప్రాతిపదికపై అనుభవించు గుత్త హక్కును వేలమును నగరపాలక సంస్థ కార్యాలయము నందు ది.04-01-2025 తేదీ నుండి ది. 09-01-2025 తేది వరకు నిర్వహించబడును.

వేలములో పాల్గొనుటకు ఆసక్తి గలవారు యిందుతో జతపర్చబడిన పట్టికలో చూపిన ప్రకారము ధరావత్తు సొమ్ము కమీషనరు, నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం వారి పేరున డిమాండు డ్రాఫ్టు మరియు మూడు సంవత్సరముల కాలమునకు బ్యాంకు గ్యారంటీ తీసుకొని ఆఫీసులో ది.03-01-2025 వ తేది మధ్యాహ్నం గం.1:00 లోపు దరఖాస్తు దాఖలు చేయవలెను. చెక్కులు స్వీకరించబడవు. ఒక్కొక్క షాపునకు విడివిడిగా ధరావత్తు, బ్యాంకు గ్యారంటీ, ఆధార్ జిరాక్సులతో దరఖాస్తు దాఖలు చేయవలెను. దరఖాస్తు దాఖలు పరిచినవారిని మాత్రమే వేలమునకు అనుమతించబడును. వేలం కమిషనరు గారిచే గాని, లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని నిర్వహించబడును. వేలములో పాల్గొనువారు నగరపాలక సంస్థకు ఏ విధమైన బకాయిలు వుండరాదు.

వేలములో ఖాయపరచిన అద్దెతో 3 నెలల అద్దె (జి.ఎస్.టి. అదనము) అడ్వాన్సుగా 7 దినములలోగా చెల్లించిన తదుపరి షాపు అప్పగించబడును. వేలములో ఖాయపరచిన అద్దెపై 18% జి.ఎస్.టి. తో ప్రతి నెల 10వ తారీఖు లోగా కలిపి చెల్లించవలెను. మొదటిసారి లీజు కాలము 3 సంవత్సరములు, తదుపరి 3 సంవత్సరములకు స్థాయీ సంఘము వారి ఆమోదమునకు లోబడి 33 1/3 శాతం పెంపుదల (లేదా) 10% మార్కెట్ విలువ సంవత్సరము అద్దెగా లేదా పరిసరాల ప్రాంతాలలోని షాపుల అద్దె విలువ ఏది అధికమో దానిపై అద్దె హెచ్చింపు నిబంధనపై పొడిగించబడును. లీజుకాలము 25 సంవత్సరముల వరకు మాత్రమే పొడిగించబడును. తదుపరి షాపు నగరపాలక సంస్థకు అప్పగించవలెను. వేలం ఖాయపరచుటకు లేదా తిరస్కరించుటకు కమీషనరు గారికి పూర్తి అధికారం కలదు. మరియు నగరపాలక సంస్థ విధించు అన్ని ఇతర షరతులకు లోబడి వేలము నందు పాల్గొనవలెను. నగరపాలక సంస్థ కార్యాలయములో రెవెన్యూ విభాగము నందు ఎ16 గుమస్తా నుండి షాపులు, నెలవారీ అద్దె, చెల్లించవలసిన ధరావత్తు దాఖలు చేయవలసిన బ్యాంకు గ్యారంటీ, వేలం నిర్వహించుచున్న తేదీ మొదలగు వివరములను పొందగలరని తెలియచేయడమైనది.

సం/- **కమిషనరు,**

నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

I.A.No.892/2024 in A.S.S.R.No.4846/2024

Between:-

Salumuri Simhachalam, W/o Satya narayana, Hindu, Aged 68 Years House Wife, Door No. 1-84, Pattipalern Tadepalligudem, TPGM JCJ

...Appellant/Plaintiff

And

Pasila Suri Venkat Appa Rao S/o Satyanarayana, Hindu, Aged 46 years. Property, Door No. 36-31-4, Innespeta, Ramalayam Street, Rajahmundry RJCJ.

...Respondent/Defendant

పై నంబరు పిటిషన్‌లో రెస్పాండెంటు /డిఫెండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది.03-01-2025** సం॥రం తేదీ ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషన్ మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **G.శ్రీనివాసరావు**

19-12-2024 అడ్వకేట్, రాజమండ్రి

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AND ARBITRATORAT KAKINADA

AACF NO. 21 OF 2022

Between:

M/s Shriram Chits Private Limited, Rajamahendravaram-I Branch, Rep by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao, S/o. Satyanarayana Murthy (Late), Aged 42 Years, O/O.Zonal Office, Innespeta, Rajamahendravaram

...Disputant

And

1. Valiveti Ram Gopal, S/O.Venkateswarlu, Hindu, Aged 83 Yrs, Pension Holder., R/O. D.No. 11-6-29/2, Srinivasapuram, Kovvur, W.G.Dt.
2. Velama Veera Naga Babu, S/O. Rama Chandra Rao, Hindu, Aged 36 Yrs, KH Helper, Mechanical Dept., S.C.Railway, Rajamahendravaram, Emp No. 244IG131488., R/O.D.No. 7-14-3/1, Ullithota Street, Vasamsetti Vari Veedhi, Rajamahendravaram:

...Opponents

నోటీసు

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.16,408/-** కొరకు దావా దాఖలు చేసి యున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపొనెంట్స్ **1** మరియు **2** యొక్క హాజరు నిమిత్తం **ది.27-12-2024** వ తేదిన వాయిదా అయివున్నది. కావున **ది.27-12-2024వ** తేది ఉదయం **11.00 గం॥లకు** డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట స్వయంగ గాని మీ ప్లీడరు గారి ద్వారా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షంగ విచారించి తీర్మానించబడును.

డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్

స్థలం: కాకినాడ కాకినాడ

12-12-2024

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AND ARBITRATORAT KAKINADA

AACF NO. 20 OF 2022

Between:

M/s Shriram Chits Private Limited, Rajamahendravaram-I Branch, Rep by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao, S/o. Satyanarayana Murthy (Late), Aged 42 Years, O/O.Zonal Office, Innespeta, Rajamahendravaram

...Disputant

And

1. Midde Satti Babu, S/O. Narayana Murthy, Hindu, Aged 47 Yrs, Cars Sales & Purchase, J.N.Road, Rajamahendravaram., R/IO. D.No. 4-11, U.G.Palem, Vinayakagudi Daggara, Velicheru, Atreyapuram Mandal.
2. Jujjavarapu Sirisha, W/O. Venkata Ramesh, Hindu, Aged 41 Yrs, Sri Lalitha Finance Partner, Main Road, Rajamahendravaram., R/O.D.No. 78-11-3, Sri Gowthami School, Syamala Nagar, Gandhipuram-3, Rajamahendravaram.
3. Jujjavarapu Venkata Ramesh, S/O. Veerraju, S/O. Veerraju, Hindu, Aged 52 Yrs, Prop. Sri Lalitha Finance, Rajamahendravaram., R/0.78-11-3, Sri Gowthami School, Syamala Nagar, Gandhipuram-3, Rajamahendravaram

....Opponents.

నోటీసు

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.19,405/-** కొరకు దావా దాఖలు చేసి యున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపొనెంట్స్ **1** నుండి **3** యొక్క హాజరు నిమిత్తం **ది.27-12-2024** వ తేదిన వాయిదా అయివున్నది. కావున **ది.27-12-2024వ** తేది ఉదయం **11.00 గం॥లకు** డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట స్వయంగ గాని మీ ప్లీడరు గారి ద్వారా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షంగ విచారించి తీర్మానించబడును.

డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్

స్థలం: కాకినాడ కాకినాడ

12-12-2024